క్లుప్తంగా

అందరికీ అందుబాటులో హైవే గ్రీన్ సిటీ



నెల్లూరు(బృందావనం): వినియోగదారుల మన్ననలు పొందిన స్కంధ డెవలపర్స్ అందరికీ అందుబాటులో ఆమంచర్ల వద్ద శ్రీలక్ష్మీనరసింహాస్ హైవే గ్రీన్ సిటీని ప్రారంభించిందని నిర్వాహకుడు గూడూరు రిషికుమార్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్లను శుక్రవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కాలుష్య రహిత వాతావరణంలో అందరికీ అందుబాటులో ఉండేలా సౌకర్యవంతమైన ఓపెన్ ప్లాట్లను విక్రయిస్తున్నామని తెలిపారు. సునీల్‌చౌదరి, ప్రసాద్‌గుప్తా, అలీమ్, వసంత్‌రెడ్డి, నరసింహులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీల బదిలీ

నెల్లూరు(క్రైమ్): రాష్ట్ర వ్యాప్తంగా 49 మంది ఏఎస్పీలను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను శుక్రవారం జారీ చేసింది. జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్స్) ప్రసాద్‌ను బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఏఎస్పీ అడ్మిన్‌గా బదిలీ చేశారు. ఇంటెలిజెన్స్ ఏఎస్పీ వాకా రాంబాబు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి బదిలీ అయ్యారు.

నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో పీజీ చేస్తున్న విద్యార్థిపై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని జొన్నవాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అహ్మద్‌బాబు అన్నారు. శుక్రవారం పీహెచ్‌సీ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత పెన్నా లెవెన్స్

కోవూరు: స్వాతంత్య్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా మండలంలోని గంగవరం గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను యువత కడింపాటి అన్వేష్, తలారి స్వదీప్, అన్నం ప్రసాద్, షేక్ మస్తాన్ తదితరులు నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో పోతిరెడ్డిపాళేనికి చెందిన పెన్నా లెవెన్స్ గెలిచింది. రెండో స్థానంలో గంగవరం యూత్, మూడో స్థానంలో దామరమడుగు యూత్ నిలిచాయి. శుక్రవారం వారికి బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథి గూటూరు శ్రీధర్‌నాయుడిని నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో జానా వెంకటేశ్వర్లుగౌడ్, అజగంటి శ్రీనివాసులు, శివకుమార్, మధుసూదన్‌రెడ్డి, గోనెల ప్రసన్నకుమార్, తలారి బాబు, గంగపట్నం విజయ్‌కుమార్, పూల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పౌరసరఫరాల గోదాములో తనిఖీ

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పట్టణంలోని పౌరసరఫరాల గోదామును మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాక్‌కు సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం

మనుబోలు: మండల కేంద్రంలోని కోదండరామపురం దేవాంగులవీధిలో ఉన్న పోలేరమ్మ ఆలయంలో అమ్మవారి పంచలోహ విగ్రహం తయారీ కోసం దాతలు అక్కిశెట్టి నరేంద్ర, మానసాదేవి రూ.లక్ష విరాళాన్ని శుక్రవారం అర్చకుడు శ్రీనివాసులుకు అందజేశారు. దాతలను పోలేరమ్మ కమిటీ సభ్యులు అభినందించారు. వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకుని పోలేరమ్మకు పంచామృతాలతో అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు.

పూరిల్లు దగ్ధం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని నాగమాంబపురం గ్రామంలో ఓ మహిళకు చెందిన పూరిల్లు శుక్రవారం తెల్లవారుజామున దగ్ధమైంది. స్థానికుల కథనం మేరకు.. మహిళ తన మనుమరాలితో కలిసి ఇంట్లో నిద్రిస్తోంది. ఈ సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. స్థానికుల సహాయంతో వారిద్దరూ ఇంట్లో నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. మంటల కారణంగా టీవీ, బీరువా ఇతర వస్తువులు కాలిపోయాయి. రూ.50 వేల నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు. తహసీల్దార్ ఆదేశాలతో స్థానిక వీఆర్వో వెంకటేశ్వర్లు వివరాలు సేకరించారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

తోటపల్లిగూడూరు: మండలంలోని వరకవిపూడి పంచాయతీ అనంతపురం గ్రామంలో ఓ ఇంట్లో ఉన్న అక్రమంగా నిల్వ ఉంచిన 83 మద్యం బాటిళ్లను పోలీసులు గురువారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై జంపాని కుమార్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రావు అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా మద్యం బాటిళ్లు ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. అతడిని అరెస్ట్ చేశారు.

శ్రావణ శోభ



పూజ చేస్తున్న మహిళలు



విశేషాలంకారంలో రాజరాజేశ్వరి అమ్మవారు

- భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

నెల్లూరు(బృందావనం): శ్రావణమాస రెండో శుక్రవారాన్ని పురస్కరించుకొని నగరంలోని వివిధ ఆలయాల్లో కొలువైన జగజ్జననికి విశేష పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

- నగరంలోని రాజరాజేశ్వరి దేవస్థానంలో అమ్మవారు వరలక్ష్మిగా దర్శనమిచ్చారు. వ్రతాన్ని నిర్వహించారు. దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త రత్నం జయరామ్, ఈటే వెంకటసుబ్బయ్య పర్యవేక్షించారు.
- సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు విశేషాలంకారంలో దర్శనమిచ్చారు. సామూహిక కుంకుమార్చన, పూలంగిసేవ, చందనాలంకారం, పల్లకిసేవను భక్తిప్రపత్తులతో నిర్వహించారు.
- సుజాతమ్మకాలనీలోని కృష్ణ యోగ మందిర ప్రాంగణంలో గల అష్టలక్ష్మి మందిరంలో స్వర్ణమహాలక్ష్మి మూలవర్లు, ఉత్సవమూర్తికి అభిషేకాలు, పూజలు చేశారు. ఉభయకర్తలుగా అనపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి, సులోచనమ్మ దంపతులు వ్యవహరించారు. డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ పర్యవేక్షించారు.
- వేదాయపాళెంలోని కృష్ణ మందిర ప్రాంగణంలో గల వైభవలక్ష్మి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని హిందూ ధర్మ ప్రచార పరిషత్ కో ఆర్డినేటర్ స్వామినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, పూజలు చేశారు. మందిర ధర్మకర్త చిత్తూరు వెంకటేశ్వర్లు, కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, వేణుబాబు, ప్రధాన కార్యదర్శి సుబ్బరామరాజు, కోశాధికారి శ్రీనివాసులు తదితరులు పర్యవేక్షించారు.
- బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజను నిర్వహించారు. ఉభయకర్తలుగా ఆదిశేషయ్య, వెంకటసుబ్బమ్మ దంపతులు వ్యవహరించారు. మందిర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అమర్తలూరు వెంకటేశ్వర్లుగుప్తా, సోమిశెట్టి వెంకటరత్నం, కోశాధికారి తన్నీరు మస్తాన్‌రావు పర్యవేక్షించారు.
- నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి.. మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానాలు, శబరి శ్రీరామక్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.

నెల్లూరు సిటీ: నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదిలక్ష్మి అమ్మవారికి అభిషేకం, పల్లకిసేవను నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ప్రధానార్చకుడు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో జరిపారు. ఉభయకర్తలుగా వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, కుటుంబసభ్యులు వ్యవహరించారు.



వ్రతాన్ని ఆచరిస్తున్న మహిళలు



వేదగిరిలో..



అష్టలక్ష్మి ఆలయంలో..



శబరి శ్రీరామక్షేత్రంలో..



వైభవలక్ష్మి ఆలయంలో..



మల్లేశ్వరస్వామి దేవస్థానంలో..

గవర్నర్‌కు ఘన స్వాగతం



నెల్లూరు(బారకాసు): నగరానికి శుక్రవారం విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు రైల్వేస్టేషన్లో కమిషనర్ సూర్యతేజ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

'బంగ్లాదేశ్‌లోని హిందువులను రక్షించాలి'

నెల్లూరు(బారకాసు): బంగ్లాదేశ్‌లో హింసకు బలవుతున్న హిందువులను రక్షించాల్సిన బాధ్యత భారత్‌పై ఉందని బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ లాల్ ఖాజామస్తాన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హిందూ మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి ప్రాణాలతో పాటు ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు.

పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడికి ప్రశంసపత్రం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్‌కు ప్రశంసపత్రాన్ని అందజేశారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో ప్రశంసపత్రాన్ని వీఎస్‌యూ రిజిస్ట్రార్ సునీత చేతుల మీదుగా అందుకున్నారు. మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహానగర సంకీర్తన రేపు



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): ఇంటింటా భగవద్గీత – నెల్లూరంతా భగవద్గీత మహాసంకీర్తనను నగరంలో ఆదివారం నిర్వహించనున్నామని గీతా వైభవ్ ట్రస్ట్ చైర్మన్, గీతాప్రబోధక్ నజీర్‌బాషా పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను మూలాపేట శివగిరికాలనీలోని ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన సమీపంలోని గీతామందిరం నుంచి పురమందిరం వరకు కార్యక్రమాన్ని చేపట్టనున్నామని వివరించారు. పురమందిరంలో గీతాపారాయణ ప్రవచనలు, ప్రజాప్రతినిధుల సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించనున్నామని చెప్పారు. శ్రీనివాసరావు, రవి, ఇందిర, నాగేశ్వరరావు, శశిధర్, నాగరాజు, పద్మావతి, విజిత, శివజ్యోతి, వాణి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌కు ఘన సన్మానం



నెల్లూరు(బృందావనం): పొదలకూరు రోడ్డులోని జెడ్పీ హైస్కూల్లో 21 మంది సీనియర్ వాకర్లను జెడ్పీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మెట్టు సుధాకర్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి రాజగోపాల్, సుబ్బారెడ్డి, చెంచయ్య, ఖాజామస్తాన్, కృష్ణయ్య, ప్రసాద్, రమణమూర్తి, మేరీ బ్లెస్సింగ్టన్, రావమ్మ, హరిసుధ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల ప్రారంభం





ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని చేపల మార్కెట్ వద్ద అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సూర్యతేజతో కలిసి మంత్రి నారాయణ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం టీడీపీ నేతలు, నిరుపేదలతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, నుడా మాజీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ జెడ్పీటీసీ విజేతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ: నగరంలోని ఏసీ కూరగాయల మార్కెట్ వద్ద అన్న క్యాంటీన్‌ను జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్‌తో కలిసి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. జనసేన నేతలు నూనె మల్లికార్జున్‌యాదవ్, సుజయ్‌బాబు, గునుకుల కిశోర్ పాల్గొన్నారు.

- నగరంలోని కొత్త హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. జేసీ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల అందజేత



నెల్లూరు(వీఆర్సీసెంటర్): బోడిగాడితోటలోని అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న 25 మంది విద్యార్థులకు బ్యాగులు, పలకలను ప్యూర్ స్మైల్స్ సేవా సంస్థ నిర్వాహకురాలు పర్వీన్ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వివిధ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శనివారం ఉండదని నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వరపురం సబ్‌స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వరపురం, ఇస్లాంపేట, గాంధీగిరిజనకాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా ఉండదని చెప్పారు.

- బీవీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని షార్ కాలనీ, బ్యాంక్ కాలనీ, అనగుంట, ఆర్టీఏ కార్యాలయం తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

గౌతు లచ్చన్నకు ఘన నివాళి



నెల్లూరు(వీఆర్సీసెంటర్): సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను నగరంలోని తిరుపతినాయుడు కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గౌడ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉదయగిరి నరసింహులుగౌడ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సుబ్రహ్మణ్యంగౌడ్, రఘురామ్ ముదిరాజ్, స్వర్ణా వెంకయ్య, వెంకటేశ్వర్లు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న హేమలత

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్రంలో కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలు తప్పవని సీఐటీయూ అధ్యక్షురాలు హేమలత పేర్కొన్నారు. నగరంలో శుక్రవారం నుంచి నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సీఐటీయూ సమావేశాలకు హాజరైన ఆమె మాట్లాడారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశాల్లో చర్చించనున్నామని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలవుతున్నా, కార్మికులకు సంబంధించిన ఏ ఒక్క అంశాన్ని నేటికీ ప్రస్తావించలేదని ఆరోపించారు.

టీడీపీ కార్యకర్తకు మంత్రి పరామర్శ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని 42వ డివిజన్‌కు చెందిన టీడీపీ కార్యకర్త షరీఫ్ ఇటీవల అనారోగ్యానికి గురవ్వడంతో ఆయన ఇంటికెళ్లి మంత్రి పొంగూరు నారాయణ శుక్రవారం పరామర్శించారు. బాధితుడికి రూ.లక్షను అందజేస్తామని ప్రకటించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు అజీజ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



వ్యాయామ పరికరాలను పరిశీలిస్తున్న ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ

నెల్లూరు(బారకాసు): నగర వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని.. దీనికి సంబంధించి పెన్నా తీరంతో పాటు పార్కుల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని తిక్కన పార్కు, నెల్లూరు బ్యారేజీ, పినాకినీ పార్కు తదితర ప్రాంతాలను మంత్రి నారాయణతో కలిసి శుక్రవారం పరిశీలించిన అనంతరం రామనారాయణరెడ్డి మాట్లాడారు. నెల్లూరు బ్యారేజీ నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వెనుక వైపు.. పొట్టేపాళెం రోడ్డు వరకు ఐదు కిలోమీటర్ల పొడవున పెన్నా తీరాన్ని అభివృద్ధి చేసి నగర వాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. దీనికి సంబంధించిన కన్సల్టెన్సీని త్వరలో నియమించి సాంకేతిక అంశాలతో కూడిన నివేదికను తెప్పించనున్నామన్నారు. పురపాలక శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు నగర నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధుల మంజూరుకు కొరత ఉండదన్నారు. పినాకినీ పార్కులో బ్యాడ్మింటన్, వాలీబాల్ కోర్టులు, వ్యాయామశాలను అభివృద్ధి చేశామని, అవసరమైన చోట వాటికి మరమ్మతులు చేయించి తిరిగి క్రీడాకారులు ఉపయోగించుకునేలా కృషి చేస్తామని వెల్లడించారు. కమిషనర్ సూర్యతేజ, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల నిరసన ర్యాలీ



నారాయణ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో..



అల్లీపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో..

నెల్లూరు(అర్బన్): కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కళాశాలలో విధుల్లో ఉన్న మహిళా డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ నగరంలోని నారాయణ మెడికల్ కళాశాల వైద్యులు, వైద్య విద్యార్థులు భారీ నిరసన ర్యాలీని శుక్రవారం చేపట్టారు. వడ్డిపాళెం వరకు నిర్వహించిన ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. దోషులను ఇప్పటివరకు గుర్తించకపోవడం అక్కడి ప్రభుత్వ వైఫల్యమని ధ్వజమెత్తారు. ర్యాలీకి ఏబీవీపీ నేతలు హాజరై మద్దతు పలికారు. ఆస్పత్రి ఏజీఎం శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- జిల్లాలోని 52 పీహెచ్‌సీలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు ఏపీపీహెచ్‌సీడీఏ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు. ప్రభుత్వ వైద్యుల సంఘ అధ్యక్షుడు డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, సంఘ కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ: అల్లీపురంలోని పీహెచ్‌సీ వద్ద డాక్టర్లు, సిబ్బంది నల్లబ్యాడ్జీలను ధరించి శాంతియుత నిరసన తెలిపారు. వైద్యులు హజరత్‌రెడ్డి, బలరామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫలాలు అందరికీ అందాలి



మాట్లాడుతున్న శీనునాయక్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సైన్స్ ఫలాలు అందరికీ అందాలని జేవీవీ నెల్లూరు నగరాధ్యక్షుడు శీనునాయక్, జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ కాలేషాబాషా పేర్కొన్నారు. నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నగర కమిటీ 17వ వార్షిక మహాసభను శుక్రవారం నిర్వహించారు. అనంతరం పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య.. జేవీవీ నేతలు కృష్ణంరాజు, మోహన్‌రావు.. కోల్‌కతాలో హత్యాచారానికి గురైన వైద్య విద్యార్థి.. వయనాడ్ వరద బాధితులకు సంతాపం తెలియజేశారు. జేవీవీ నేతలు విజయ్‌కుమార్, విద్యాచరణ్, మోహన్ తదితరులు, పాల్గొన్నారు.

19న చండీహోమం

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని శంకరమఠంలో చండీహోమాన్ని సోమవారం నిర్వహించనున్నామని నిర్వాహకులు నందకిషోర్, ఉషాకుమారి దంపతులు తెలిపారు. వివరాలకు 96528 60264, 99499 18358 నంబర్లను సంప్రదించాలని కోరారు.